క్లుప్తంగా

సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయండి



మాట్లాడుతున్న విష్ణుమూర్తి

ఎల్.ఎన్.పేట: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి అన్నారు. గొట్టిపల్లి, కరకవలస గ్రామ సచివాయాల్లో వలంటీర్లు, గృహ సారథులు, గ్రామ సచివాలయ కన్వీనర్లతో శనివారం సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా.. అర్హత ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న విషయాన్ని తెలియజేయాలన్నారు. జగన్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేయాలని సూచించారు. మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివరావు, రెడ్డి సీతారాం, ఈఓపీఆర్డి డి.శ్యామలాదేవి, బలగ గోవిందరావు, తల సముద్రం శోభన్‌బాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు బయోమెట్రిక్ తప్పనిసరి



మాట్లాడుతున్న ఎంపీ రమణ

సారవకోట: జగనన్న విద్యాకానుక కిట్లు తీసుకున్న విద్యార్థుల బయోమెట్రిక్ తప్పనిసరిగా తీసుకోవాలని ఎంఈవో ఎంపీ రమణ సూచించారు. స్థానిక ఎంఆర్సీలో ప్రధానోపాధ్యాయులతో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతరం కొత్తగా విధుల్లో చేరిన ఎంఈఓ-2 భూలక్ష్మిని సత్కరించారు.

వాహనాల తనిఖీ



వాహన రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

బూర్జ: బూర్జ జంక్షన్‌లో వాహనాలను పోలీసులు శనివారం తనిఖీ చేశారు. అధికలోడు, డ్రైవింగ్ లైసెన్సు లేనివారికి అపరాధ రుసుం వసూలు చేశారు. వాహనదారులు పక్కాగా రహదారి నిబంధనలు పాటించాలని, వాహనానికి సంబంధించిన రికార్డులన్నీ అందుబాటులో ఉంచుకోవాలని హెడ్‌కానిస్టేబుల్ పి.రమణారావు సూచించారు.

సమగ్ర సర్వే రాళ్లు సిద్ధం

ఎల్.ఎన్.పేట: కృష్ణాపురం రెవెన్యూ పరిధిలో సమగ్ర భూమి రీసర్వే పూర్తయినందున రాళ్లు పాతేందుకు సిద్ధం చేశామని తహసీల్దారు ఆర్.అప్పలరాజు చెప్పారు. కృష్ణాపురం, తురకపేట గ్రామాలకు చెందిన రైతులు కృష్ణాపురం రెవెన్యూ గ్రామంలో భూములు కలిగి ఉన్నారన్నారు. ఆయా రైతులకు అందుబాటులో రాళ్లు సిద్ధం చేశామన్నారు. వారం రోజుల్లో రాళ్లు పాతేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

అంగన్‌వాడీ భవనం పనులు పరిశీలన



పనులు పరిశీలిస్తున్న దృశ్యం

సారవకోట: నాడు-నేడు పథకం ద్వారా నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ జి.జయదేవి సూచించారు. సారవకోట మండల కేంద్రంలోని నాలుగో అంగన్‌వాడీ కేంద్రానికి మంజూరైన నూతన భవన నిర్మాణ పనులను ఆమె శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సారవకోట-4, అలుదు-1 కేంద్రాలకు నూతన భవనాలు మంజూరైనట్టు పేర్కొన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అసిస్టెంట్లను సూచించారు. సీడీపీవోలు కామాక్షి, మణి, సూపర్‌వైజర్లు సుజాత, సీతారత్నం ఉన్నారు.

వాతావరణంలో మార్పులపై అవగాహన



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

పాతపట్నం: వాతావరణంలో మార్పుల (గ్లోబల్ వార్మింగ్)పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధ్యాపకుడు శివప్రసాద్ పట్నాయక్ అన్నారు. శనివారం ప్రపంచ వాతావరణ మార్పు దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన ర్యాలీని సెంటిన్స్ అన్ పాఠశాల విద్యార్థులు నిర్వహించారు. ప్రకృతిని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిసుందని నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జి.సింహాచలం, మూర్తి, జ్యోతిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గడప గడపకు సంక్షేమం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- క్రిష్ణాపురంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గడప గడపకు సంక్షేమ పథకాలు చేరువవుతుండడంతో ప్రజలంతా ఎంతో ఆనందంగా ఉన్నారని శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. క్రిష్ణాపురం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరించారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎలా ఉన్నారు, వారికి సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయి, వారి సమస్యలు ఏమిటి, గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి విషయాలను తెలుసుకోమని సీఎం జగన్ పంపించారని చెప్పారు. నాలుగేళ్లలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇంటింటా సంతోషాన్ని నింపుతున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. సంక్షేమ పథకాల కోసం ఎవరికీ ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. పార్టీలకు అతీతంగా.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. ప్రతి కుటుంబాన్ని కలిసే అవకాశం ప్రభుత్వం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పప్పల రమేష్ కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్, నాయకుడు గార రమణ పాల్గొన్నారు.

రవికుమార్.. నోరు అదుపులో పెట్టుకో

- తమ్మినేని చిరంజీవి నాగ్



మాట్లాడుతున్న చిరంజీవినాగ్

ఆమదాలవలస: ఆమదాలవలస గ్రామ దేవత పాలపోలమ్మ అమ్మవారికి చెందిన నగలను స్పీకర్ సతీమణి వాణమ్మ దోచుకున్నారని లేనిపోని ఆరోపణలు చేయడం ప్రభుత్వ మాజీ విప్ కూన రవి కుమార్‌కు తగదని, మతిభ్రమించి మాట్లాడుతున్న ఆయన నోరు అదుపులో పెట్టుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. ఆలయ నూతన కమిటీ నియామకం సందర్భంగా శనివారం ఆలయానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆమదాలవలసలో ఎవరు ఎమ్మెల్యేగా ఉంటే వారి ఆధీనంలో ఆలయ నూతన కమిటీ ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అందుకే పాత కమిటీ రద్దు చేసి నూతన కమిటీని గౌరవ అధ్యక్షులుగా ఉన్న స్పీకర్ తమ్మినేని సీతారాం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. దీన్ని రాజకీయం చేస్తూ అమ్మవారి ఆలయంపై లేనిపోని ఆరోపణలు చేయడం రవికుమార్‌కు తగదన్నారు. దేవుడు సొమ్ము తినేస్థితి తమ్మినేని కుటుంబానికి లేదన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తన తండ్రి సీతారాం నియోజకవర్గంలోని పలు ఆలయాలను అభివృద్ధి చేశారన్నారు. అలాగే తన తల్లి వాణమ్మ పలు ఆలయాలకు వెండి, బంగారు ఆభరణాలు సొంత డబ్బు వెచ్చించి వితరణగా అందజేశారని గుర్తు చేశారు. పాలపోలమ్మ తల్లి బంగారాన్ని వాణమ్మ దోచుకున్నారని అనడానికి రవికుమార్‌కు నోరు ఎలా వచ్చిందోనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఆరోపణ చేయడం తగదన్నారు. వచ్చే మంగళవారం అదే ఆలయానికి స్పీకర్ కుటుంబ సమేతంగా వచ్చి ప్రమాణం చేస్తామని, రవికుమార్‌కు నీతి, నిజాయితీ ఉంటే కుటుంబ సభ్యులతో ఆలయానికి వచ్చి చేసిన ఆరోపణ కచ్చితమైనదని బహిరంగంగా చెప్పగలవా అని సవాల్ విసిరారు. ఈ విషయాన్ని ఇంతటితో విడిచిపెట్టమన్నారు. ఇది తమ్మినేని కుటుంబ పరువుకు సంబంధించిన విషయమని.. కూనపై పరువు నష్టం దావా వేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సమావేశంలో పార్టీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, మాజీ వైస్ ఫ్లోర్ లీడర్ ఎ.ఉమామహేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు దుంపల శ్యామలరావు, డి.చిరంజీవిరావు, కె.శ్యాంప్రసాద్, శిల్లా మల్లికార్జునరావు, జె.కె.వెంకటేశ్వరరావు ఉన్నారు.

పాలపోలమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ నియామకం



ప్రమాణం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

ఆమదాలవలస: ఆమదాలవలస గ్రామ దేవత పాలపోలమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం ఆదేశాల మేరకు ఆయన తనయుడు చిరంజీవినాగ్ ఆధ్వర్యంలో శనివారం నూతన కమిటీని ఏకగ్రీవంగా నియమించారు. అధ్యక్షుడుగా కూన బాలకృష్ణ, కోశాధికారులుగా శిల్లా మల్లికార్జునరావు, గుడ్ల బాబు, సభ్యులుగా బొడ్డేపల్లి జోగారావు, బలివాడ రాజేష్ శర్మ, కూన రామకృష్ణ, కెల్లి శ్రీనివాసరావు, కటకం పూర్ణచంద్రరావు, వెంకు మహంతి వెంకటరమణ, జె.కె.వెంకబాబు, దుంపల శ్యామలరావు, తమ్మన మదన్‌కుమార్, పైడి అయ్యప్ప, అబ్బా రెడ్డి, బోనంగి కనకరాజు, కుసుమంచి శ్యాం ప్రసాద్‌రావు, కూన కార్తిక రాజు, సనపల మధు ఎన్నికయ్యారు. నూతన కమిటీ పాలపోలమ్మ తల్లి విగ్రహం వద్ద ప్రమాణ స్వీకారం చేశారు. చించారు. పాలన తీరు పారదర్శకంగా ఉండాలనిఆయన స్పష్టం చేశారు.

జగనన్న సురక్షను విజయవంతం చేయాలి

నరసన్నపేట: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు విజయవంతం చేయాలని సచివాలయ కన్వీనర్ సురంగి నర్సింగరావు అన్నారు. తామరాపల్లిలో వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, ప్రధాన కార్యకర్తలతో శనివారం సమావేశమయ్యారు. అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలన్నారు. అటవీ అభివృద్ధ కమిటీ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, నాయకులు ముచ్చ గణేష్, బగ్గు రమణయ్య, తోట భార్గవ్ ఉన్నారు.

సారవకోట: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో విశ్వేశ్వరరావు అన్నారు. సారవకోట, గొర్రిబంద సచివాలయాల్లో వలంటీర్లు, గృహసారథులతో అవగాహన కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ శంకరరావు, ఎంపీటీసీ సభ్యుడు రామారావు ఉన్నారు.

పాతపట్నం: జగనన్న సురక్షతో వలంటీర్లు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి, అర్హులైన వారికి అవసరమైన సర్టిఫికెట్లు అందించాలని మండల ప్రత్యేకాధికారి మంచు కరుణకరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎంపీడీవో జయంత్ ప్రసాద్, ఈవోపీ ఆర్డీ ప్రసాద్ పండా, ఈవో కూర్మరావు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాల పంపిణీ



ఆమదాలవలస రూరల్: రైతులకు విత్తనాలు అందజేస్తున్న తమ్మినేని వాణి

ఆమదాలవలస రూరల్: రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణి అన్నారు. గ్రామంలోని ఆర్‌బీకేలో రైతులకు విత్తనాలు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆర్‌బీకేల ద్వారా గ్రామాల్లోనే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో పాటు వ్యవసాయ సేవలు అందుతున్నాయన్నారు. మండల వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు, మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, కొత్తవలస ఎంపీటీసీ సభ్యుడు కూటికుప్పల సన్యాసిరావు, సచివాలయాల మండల కో ఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్ పాల్గొన్నారు.

జలుమూరు: అల్లాడలో రైతులకు విత్తనాలను అందజేశారు. అల్లాడ సొసైటీ అధ్యక్షుడు ఎం.శ్యామలరావు, వ్యవసాయ అధికారి కె.సురేష్ కుమార్ పాల్గొన్నారు.

నరసన్నపేట: ఉర్లాం ఆర్‌బీకేలో సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి విత్తనాలను పంపిణీ చేశారు. నాయకులు నడిమింటి శాంతారావు, పోలాకి రమణయ్య, అప్పిన ఆనంద్ పాల్గొన్నారు.

నీట్ మొదటి ర్యాంకర్‌కు సన్మానం



వరుణ్ చక్రవర్తిని సత్కరిస్తున్న దృశ్యం

సారవకోట: నీట్‌లో మొదటి ర్యాంకు సాధించిన బోర వరణ్ చక్రవర్తిని అలుదు హెల్పింగ్ హేండ్స్ సంస్థ ఆధ్వర్యంలో అలుదు గ్రామంలో శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి హాజరైన ఇంటర్ బోర్డు ఆర్ఐవో పి.దుర్గారావు మాట్లాడుతూ.. తన తల్లి బిక్షాటన చేసి చదివించిందని.. ప్రస్తుతం అర్ఐఓగా పని చేస్తున్నానని గుర్తు చేశారు. కనుక తల్లిదండ్రులు వారి పిల్లల్ని చదివించేటప్పుడు తమ కష్టాన్ని తెలియనివ్వకుండా చక్కటి అవకాశాలు కల్పించి వారికి చదువుపై ఆసక్తి కల్పించాలని సూచించారు. వరుణ్ చక్రవర్తికి నీట్‌లో 720 మార్కులకు 720 రావడం విశేషమని.. అటువంటి ఉన్నత శిఖరాలు మన జిల్లాకు రావడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, జెడ్పీటీసీ సభ్యురాలు వరుదు నాగేశ్వరి, సర్పంచ్ సాగిపల్లి దండాశి, అలుదు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తంప రామారావు, ఏఎస్ఐ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు

పొందూరు: అర్హత ఉన్నవారికి కౌలురైతు గుర్తింపు కార్డును ప్రభుత్వం అందజేస్తుందని తహసీల్దార్ రాంబాబు, వ్యవసాయశాఖ ఏడీ వి.శ్రీనివాసరావులు అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలు, వీఏవోలకు కౌలు రైతు కార్డులపై శనివారం అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి బెండి బాబ్జి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణలపై ఫిర్యాదు

కొత్తూరు: నేరడి పంచాయతీ జోగిపాడు గ్రామంలోని సర్వే నంబర్ 49 గ్రామ కంఠంలో ఆక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని జోగిపాడు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు తహసీల్దార్ చక్రవర్తికి శనివారం ఫిర్యాదు చేశారు.

అటవీ పట్టాలపై గిరిజనులకు అవగాహన

మెళియాపుట్టి: అటవీ పట్టాల పంపిణీపై గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నట్టు ఉపాధి హామీ పథకం ఈసీ తారా ఆదినారాయణ రెడ్డి అన్నారు. సవర బాణాపురం గ్రామంలో గిరిజనులతో శనివారం సమావేశమై అవగాహన కల్పించారు.

కొట్లాటపై దర్యాప్తు

పోలాకి: గుప్పెడుపేట గ్రామానికి చెందిన నందుపల్లి ధనరాజ్‌పై అదే గ్రామానికి చెందిన కొందరు ఇటీవల దాడి చేసి గాయపరిచారు. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు పిరాది వరలక్ష్మి, చక్క మహేష్, చక్క బోడిరాజ్, నందుపల్లి కొర్లయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. శనివారం సాయంత్రం నరసన్నపేట సీఐ రాము గుప్పెడుపేట గ్రామంలో దర్యాప్తు ప్రారంభించారు.

26న బైదలాపురంలో 'జగనన్నకు చెబుదాం'

పాతపట్నం: బైదలాపురం గిరిజన ఆశ్రమ పాఠశాల ఆవరణలో ఈ నెల 26వ తేదీ ఉదయం పది గంటలకు టెక్కలి డివిజన్ స్థాయి 'జగనన్నకు చెబుదాం' స్పందన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని తహసీల్దార్ ఎం.రవిచంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి హాజరై వినతులు స్వీకరిస్తారన్నారు.

గ్రామాల్లో వైద్య సేవలు

బూర్జ: వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని గుత్తావల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ పైడి రోజా అన్నారు. అయ్యవారిపేట, అన్నంపేట, టీడీఆర్ రాజుపేట గ్రామాల్లో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా 75 మందికి వైద్య సేవలు అందించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

జలుమూరు: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జలుమూరు వైద్యాధికారి చల్ల వంశీకృష్ణ అన్నారు. జలుమూరు పీహెచ్‌సీలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కచ్చితమైన ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి

జలుమూరు: కచ్చితమైన ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని నియోజకవర్గం ఓటర్ల రిజిస్ట్రేషన్ నమోదు అధికారి జయదేవి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బూత్‌లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలన్నారు. తహసీల్దార్ బి.సత్యం ఉన్నారు.

జీవితాలను నాశనం చేసుకోవద్దు



మాట్లాడుతున్న సివిల్ జడ్జి ఎస్.మణి

ఆమదాలవలస: క్షణికావేశంలో తగాదాలు, కొట్లాటలకు పోయి.. కేసుల్లో ఇరుక్కొని నిండు జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆమదాలవలస జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు జడ్జి ఎస్.మణి విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.ఎస్.ఎన్.స్వామి అధ్యక్షతన, బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా బాలకార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, విద్యాహక్కు చట్టం తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏజీపీ ఎస్.గోవిందరావు, సీనియర్ న్యాయవాదులు కె.త్రినాథరావు, టి.అన్నంనాయుడు, రమణమూర్తి పాల్గొన్నారు.

బెల్లపు ఊట ధ్వంసం

మెళియాపుట్టి: మండలంలోని సవరమద్రిపాడు గిరిజన గ్రామంలో శనివారం టెక్కలి ఎస్ఈబీ పోలీసులు దాడులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1500 లీటర్ల పులిసిన బెల్లపు ఊటలు ధ్వంసం చేయగా.. 40 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ముందస్తు సమాచారంతో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. 50 కిలోల బెల్లాన్ని సైతం ధ్వంసం చేశామన్నారు.

టీడీపీ హామీలు నమ్మవద్దు



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్, పద్మప్రియ తదితరులు

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను విస్మరించిన టీడీపీ ఎన్నికలు సమీపిస్తుండడంతో లేనిపోని హామీలను ఇస్తోందని.. వాటిని ప్రజలు నమ్మవద్దని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలయ్యాయని చెప్పారు. ప్రస్తుతం అమలవుతున్న పథకాలన్నీ కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా జగన్ కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. కామేశ్వరిపేట సచివాలయం పరిధిలో శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం చేపట్టారు. కామేశ్వరిపేట, కొల్లవానిపేట, వెంకటాపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. కుటుంబాలకు అందిన లబ్ధి జాబితాను అందించారు. అనంతరం మాట్లాడుతూ.. జగన్ సీఎంగా ఉంటేనే పేదలకు మేలు జరుగుతోందన్నారు. టీడీపీ నాయకుల హామీలు నమ్మవద్దని.. అధికారం కోసం అడ్డదారులు తొక్కడం ప్రారంభించారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 2014లో అధికారం చేతికొచ్చాక ఇచ్చిన హామీలను చంద్రబాబు ఎలా విస్మరించారో గుర్తు చేసుకోవాలన్నారు. మరోసారి అలాంటి తప్పు చేయవద్దన్నారు. 2019లో ప్రజలు మంచి నిర్ణయం తీసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టడంతో సంక్షేమ పథకాలతో అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా సీఎం జగన్‌కు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కామేశ్వరిపేట సర్పంచ్ వాకముళ్ల రాధిక, నాయకులు వాకముళ్ల చక్రధర్, కోట జోగినాయుడు, పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, నాయకులు సురంగి నర్సింగరావు, రాజాపు అప్పన్న, లుకలాపు రవి, పోలాకి నర్సింహమూర్తి, కింతలి చలపతిరావు, నడిమింటి శాంతారావు, పంగ శ్రీరాములు పాల్గొన్నారు.

ఓటునమోదుపై దృష్టిసారించాలి



మాట్లాడుతున్న జయదేవి

సారవకోట: నూతన ఓటరు నమోదుపై దృష్టిసారించాలని డిప్యూటీ కలెక్టర్ జి.జయదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బీఎల్‌వోలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కర్ని ఓటరుగా నమోదు చేయాలన్నారు. శాశ్వతంగా వలసలు వెళ్లిన వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని సూచించారు. తహసీల్దార్ హనుమంతరావు, ఎంపీడీవో విశ్వేశ్వరరావు, సీడీపీఓలు కామాక్షి, మణి ఉన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమం వర్తింపు



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం: పార్టీలకు అతీతంగా..అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను వర్తింపజేస్తున్నామని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సువర్ణయుగం చూసిన రాష్ట్ర ప్రజలు మరోసారి ఆయన్నే ముఖ్యమంత్రిగా చూడాలనుకుంటున్నారన్నారు. కల్లట సచివాలయ పరిధిలోని ధనుపురం గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అధికారులు, గ్రామవలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. నాలుగేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షమ పథకాల ద్వారా అందిన లబ్ధిని వివరించి బుక్‌లెట్ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి సమస్యను పాదయాత్ర ద్వారా తెలుసుకుని రాజకీయాలకు అతీతంగా సంక్షేమం అందించిన సీఎం జగన్‌కి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. టీడీపీ తన ఉనికిని కాపాడుకునేందుకు చంద్రబాబు అండ్ కో ప్రయత్నం చేస్తోందని, మోసపూరిత మేనిఫెస్టోతో ప్రజలను మోసగించేందుకు మరోసారి సిద్ధమవుతున్నారన్నారు. చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు హితవు పలికారు. సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మీసాల వెంకటరామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు వి.చిన్నారావు, నాయకులు రెడ్డి జగదీష్, వి.బాలరాజు, జి.సుధీర్, బి.మురళీధర్, పి.నీలిమోహన్‌రావు, ఎం.శంకర్‌రావు పాల్గొన్నారు.